
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

జగిత్యాల జిల్లా వార్తలు

5★★

శుక్రవారం 23 ఫిబ్రవరి 2024



నల్లగొండలో వైభవంగా లక్ష్మీనృసింహుడి కల్యాణం 7లో..

అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చా 8లో..

సమ్మక్క ఆగమనం

● భక్తి శ్రద్ధలతో పూజలు ● కిక్కిరిసిన జాతర ప్రాంగణాలు



పొలాసలో మొక్కు చెల్లిస్తున్న యువతి...సమ్మక్క-సారలమ్మ దేవతలను పూజిస్తున్న భక్తులు

ధర్మపురి, ఫిబ్రవరి 22: ధర్మపురి గోదావరి నదీ తీరాన గల మోరీల వాగు పక్కన జరిగే శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరకు గురువారం నుంచి భ క్తుల రద్దీ పెరిగింది. వనదేవతల రాకతో జాతర ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉత్సవాల్లో భాగంగా పూజారి బైరబోయిన వెంకటయ్య ఆధ్వర్యంలో అమ్మ వారలకు నిత్య పూజలు నిర్వ హించారు. బుధవారం రాత్రి సారలమ్మ, తెల్లవారు ఝామున సమ్మక్క దేవత గద్దెకు చేరు కుంది. అనేక మంది భక్తులు రాత్రి నుంచి అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మ వారలను పూజించారు.

భక్తులు సమీపంలో గల గోదావరి నదిలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం అమ్మవారలకు ప్రీతి అయిన నిలువెత్తు బంగారం నెత్తి మీద పెట్టుకుని సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో సమ్మక్క-సారలమ్మ దేవతల గద్దెల చుట్టు ప్రదక్షిణాలు చేసి ఒడి బియ్యం, నిలువెత్తు బంగారం సమర్పించారు. కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కొందరు దంపతులు తమ కుటుంబ సౌభాగ్యం కోసం సల్లగా దీవించమ్మా అంటూ దేవతలను కొలిచారు. భక్తులు పూజారి బైరబోయిన వెంకటయ్య నుంచి ఆశీర్వాదం పొందారు. రాత్రి వరకు భక్తుల రద్దీ పెరిగిపోయింది.

భక్తుల కోసం పలువురు సేవలు

భక్తుల సౌకర్యార్థం ధర్మపురి మున్సిపాలిటీ పక్షాన పారిశుధ్య సేవలు అందించారు. ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ గంగాధర్, సిబ్బంది పర్యవేక్షించారు. తాగు నీటి కోసం వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ పక్షాన వేసిన టెంట్లు సరిపడక పక్కనే గల ఖాళీ ప్రదేశంలో సెద తీర్చారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌ఐ ఉదయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిం చారు. ధర్మ పురి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 30 మంది స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ భక్తులకు సేవలు అందించారు. ఉత్సవాల ప్రత్యేక అధికారి ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఒల్లెపు శంకర్‌రాజు, ఉపాధ్యక్షులు అల్లకొండ చంద్రయ్య సభ్యులు భక్తులకు తగు వసతులు కల్పించి, సేవలు అందించారు.

పెగడపల్లి : మండలంలో గురువారం సమ్మక్క సారక్క జాతర ఉత్సవాలు ఘనంగా సాగాయి. ఎగ్గెలకుంట సమీపంలోని సమ్మక్క సారక్క గద్దెల వద్దకు వేకువజామునుంచే మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బెల్లం (బంగారం), కోడి, మేకలతో పాటు టెంకాయలతో మొక్కులు చెల్లించుకుని వన దేవతలను ఘనంగా కొలుస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు మండల ప్రజాప్రతినిధులు, అధికారులు తరలివచ్చి ఏర్పాట్లను పరిశీలించి వనదేవతలకు మొక్కులు చెల్లించారు.

ఎండపల్లి: మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం నాడు మండలంలోని రాజారాంపల్లి గ్రామంలోని వనదేవతలను దర్శించుకున్నారు. ఆయన కు ఆలయ కమిటీ ఒగ్గు డోలుతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాజుల మల్లేశంగౌడ్, సంగ రమేష్, మేరుగు జాని, మారం జెలందర్ రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, గూడ రాంరెడ్డి, చక్రపాణి పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస గ్రామం లోని నర్సింహుల గుట్టపై గురువారం సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాల ను ఘనంగా నిర్వహించారు. రెండేళ్లకు ఒక్కసారి జరిగే ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు ఆలయ నిర్వాహకులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో గురువా రం ఉదయం హోమం, సంకుప్రారంభం, మిరిమిడి, వనం గద్దెలు నిండుట, సమ్మక్కదేవి గద్దె నిండుకొనుట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు జిల్లా నలువైపులా నుంచి భారీగా తరలివచ్చి సమ్మక్క- సారక్క గద్దెల వద్ద మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులు భారీగా తరలిరా వడంతో ఆలయపరిసరాలు కిక్కిరిసిపోయాయి.

వెల్గటూర్: వనదేవతలు సమ్మక్క సారలమ్మల జాతర మండలంలోని స్తంభంపల్లి, రాజక్కపల్లి గ్రామాలలో గురువారం వైభవంగా ప్రారంభమైంది. కోయ పూజారుల ప్రత్యేక పూజల మధ్య సారలమ్మను ఊరేగింపుగా తీసుక వచ్చి గద్దెపై నిలి పారు. జాతర కార్యనిర్వహణ కమిటీ అధ్వ ర్యంలో భక్తులకు ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జాతర ప్రాంగణంలో కొట్లు ఏర్పాటు చేశారు. జాతరలో భాగంగా భక్తులు వనదే వతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమ్మవార్ల ఆశీస్సులు తమకు ఎల్ల వేళలా ఉండాలని కోరుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు భక్త లకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశారు.



అమ్మవారల ఆశీర్వచనాలు ఇస్తున్న పూజారి



మొక్కులు తీర్చుకునేందుకు వస్తున్న భక్తులు



పెగడపల్లిలో సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద భక్తులు



ధర్మపురిలో మొక్కులు చెల్లించుకుంటున్న మహిళలు

ఆరు నెలల్లో రోడ్డు విసర్తణ పనులు

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



విస్తరణ చేపట్టే రహదారిని పరిశీలిస్తున్న జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 22: జిల్లా కేంద్రంలో రానున్న ఆరు నెలల్లో రోడ్డు విసర్తణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని తులసీ నగర్ ప్రాంతంలో ఉన్న ధన్వంతరీ దేవాలయంలో గురువారం ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో ఉన్న పలు రహదారులను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వారి పరస్పర అంగీకారంతో, పరిహారం చెల్లింపులతో విస్తరణ పనులు చేపడుతామన్నారు. అంతర్గాం నుంచి వాహనాలను మళ్లించేందుకు ఎల్ఎల్ గార్డెన్ మీదుగా గుట్ట రాజేశ్వర స్వామి ఆలయ రోడ్డును కలిపేందుకు గతంలోనే మాస్టర్ ప్లాన్‌లో రూపొందించుకున్నామన్నారు. మాస్టర్ ప్లాన్‌లో ఆమోదం పొందిన యావర్ రోడ్డును 100 ఫీట్ల రోడ్డు విస్తరణ చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీనివాస్, తేజస్విని, కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, కమటాల శ్రీనివాస్, తోపారపు రజనీ కాంత్, నాగరాజు, జుల్‌ఫెకర్ ఉన్నారు.

ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్

జగిత్యాల, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాల్సిన అవసరముందని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ అన్నారు. గురువారం జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్‌ను పట్టణంలోని జడ్పీ క్యాంపు కార్యాలయంలో నూతనంగా జిల్లా సంక్షేమాధికారిణిగా నియామకమైన వాణిశ్రీ మార్యదపూర్వకంగా కలిశారు. జడ్పీ చైర్‌పర్సన్ వసంతకు పుష్పగుచ్ఛం అందించడంతో పాటు శాలువతో సత్కరించారు. పదవీ కాలంలో చేసిన మంచి పనులు ప్రజల మనస్సుల్లో ఎల్లకాలం నిలిచిపోతాయన్నారు. ఈకార్యక్రమంలో పలువురు ఐసీడీఎస్ అధికారిణి పాల్గొన్నారు.

'సమాజ నిర్మాణంలో స్కౌట్స్ పాత్ర కీలకం'



విన్యాసాలు చేస్తున్న స్కౌట్ విద్యార్థులు

రాయికల్, ఫిబ్రవరి 22: సమాజ నిర్మాణంలో స్కౌట్స్ పాత్ర కీలకమని రాయికల్ ఎస్సై అజయ్ అన్నారు. పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమ రూపకర్త బెడెన్ పావెల్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై అజయ్ మాట్లాడుతూ విద్యార్థులను సుశిక్షితులుగా తీర్చిదిద్దడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపయోగపడు తుందని, క్రమశిక్షణ కూడా అలవడుతుందన్నారు. స్కౌట్ శిక్షణను విద్యార్థులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. స్కౌట్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో దేశ భక్తి, దైవ భక్తి, క్రమశిక్షణ, సామాజిక సేవ అలవడు తుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన భిన్నత్వంలో ఏకత్వం మూకీ అభినయం, పిరమిడ్స్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్, అకాడమికడ్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, స్కౌట్ శిక్షకుడు తీగుల్ల గోపాల్ రెడ్డి, స్కౌట్ విద్యార్థుల బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలబాలికల్లో రక్త హీనత నివారించాలి

జిల్లా ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి డాక్టర్ అనిల్

జగిత్యాల, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): బాలికల్లో రక్త హీనత నివారించాల్సిన అవసరముందని జిల్లా ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి డాక్టర్ అనిల్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు జరిపారు. రక్తహీనత నిర్ధారణ అయిన బాలికలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆర్‌బీఎస్‌కేలో భాగంగా 8వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థినులకు గుండె, చర్మ, దంత పరీక్షలు నిర్వహించి చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. బాలికలు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్, వైద్యాధికారిణి విద్య, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతిరెడ్డి, అధ్యాపకురాలు శిల్ప, ఫార్మసిస్ట్ అర్చన, ఏఎన్ఎం శ్రీలత పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడిని జయించాలి : డీఈవో

మల్యాల, ఫిబ్రవరి 22: పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలని జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. మండలంలోని నూకపల్లి మోడల్ స్కూల్‌లో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు గురువారం వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు తమ సందేహాలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షలు అంటే ఆందోళన చెందకుండా పండగలా చూస్తే ఉన్నతంగా ఎదగవచ్చునని, తద్వారా లక్ష్య సాధన సాధ్యపడుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డి. సరితాదేవి, లీడ్ ఇండియా ట్రైనర్లు శ్రీనివాస్, వరుణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యం కోసం ఎమ్మెల్యే ఆర్థిక సాయం



చిన్నారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం ఇస్తున్న ఎమ్మెల్యే దంపతులు

కొడిమ్యాల, ఫిబ్రవరి 22 : గుండెకు రంధ్రం ఏర్పడి చికిత్సకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న ఓ చిన్నారి వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆర్థిక సాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన చిలువేరి నరేష్‌శ రణ్య దంపతుల నాలుగు నెలల చిన్నారి దన్విక ఇంటికి గురువారం చొప్పదండి ఎమ్మెల్యే డా.. మేడిపల్లి సత్యంరూపాదేవి దంపతులు వెళ్లి లక్ష రూపాయల నగదును అందించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ గౌడ్, ఎంపీటీసీ రాజేశ్వరీ రాజేందర్, కేంద్ర సహకార బ్యాక్ డైరెక్టర్ మల్లిఖార్జున్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

విప్ అడ్లూరికి మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ

ధర్మపురి, ఫిబ్రవరి 22: రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసే నారెడ్డి వేర్వేరుగా పరామర్శించారు. సంఘటన జరిగిన తీరు, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

అధికారులను సన్మానించిన మెప్మా ఆర్పీలు

రాయికల్, ఫిబ్రవరి 22: రాయికల్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జగదీశ్వర్ గౌడ్, మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రకాష్‌లను మెప్మా ఆర్పీలు గురువారం శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో సీవో శరణ్య, మెప్మా ఆర్పీలు జయసుధ, రమ్య, సుమలత, భాగ్యలక్ష్మి, సుజాత, లావణ్య, అనూష, రిజ్వానా, జ్యోత్స్న పాల్గొన్నారు.

రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసింది శూన్యం

● రైతు ప్రయోజనాల కోసం బీజేపీ ప్రభుత్వం పని చేస్తుంది
● నిజామాబాద్ ఎంపీ అర్వింద్



మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

కోరుట్ల, ఫిబ్రవరి 22 : రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసింది శూన్యమని, ప్రజలకు అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. గురువారం పట్టణంలోని మార్కండేయ భవనంలో కోరుట్ల నియోజకవర్గ విస్తృత స్థాయి కారకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, పార్లమెంట్ ప్రభారీ వెంకటరమణి, అసెంబ్లీ కన్వీనర్ చెట్లుపల్లి సుఖేందర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అర్వింద్ మాట్లాడుతూ దేశంలో రైతు ప్రయోజనాల కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పసుపు పంటకు మద్దతు ధర రూ. 14 వేలు పలుకుతోందన్నారు. రైతుల ప్రయోజనాలకు ప్రధాని మోదీ సారథ్యంలో నిజామాబాదు కేంద్రంగా స్పైసీ, పసుపు బోర్డు ఏర్పాటైందన్నారు. దేశంలో పసుపు సాగు అధికంగా ఉందని రైతుల అండగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో చేతకాని పార్టీలు ఉన్నాయని అందుకే పసుపు విస్తీర్ణం తెలంగాణ తగ్గిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకుందన్నారు. షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామని చెప్పినా ఆ ఊసేలేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మాటలు నమ్మి రైతులు మోస పోవద్దని సూచించారు. మరోమారు కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. కేంద్రం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా నిజామాబాదు పార్లమెంటరీ ప్రభారి వెంకట రమణి మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ప్రధాని కృషి చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెండం గణేష్, మ్యాడవేణి నరేష్, మీనా సుఖేందర్, నాయకులు యాదగిరి బాబు, గద్దె భూమయ్య, సదాశివ్, గంగారెడ్డి, నర్సయ్య, లక్ష్మి, మన్నే గంగాధర్, పాల్గొన్నారు. అనంతరం ఎంపీ అర్వింద్ కోటి నవదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ప్రొఫెషన్ డే' వేడుకలతో సత్ఫలితాలు

ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బోయినిపల్లి శ్రీధర్ రావు

జగిత్యాల, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): విద్యా సంస్థల్లో ప్రొఫెషన్ డే వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో అభిరుచికి తగ్గట్టుగా మార్గదర్శిలా పని చేస్తుందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బోయినిపల్లి శ్రీధర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని టవర్ సర్కిల్ ప్రాంతంలో గల జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్‌లో ప్రొఫెషన్‌డే వేడుకలను నిర్వహించారు.

నర్సరీ నుంచి రెండవ తరగతి వరకు గల విద్యార్థులు పలు ప్రొఫెషన్‌లకు సంబంధించిన ప్రదర్శనలను ఇచ్చి ఆకట్టుకున్నారు. పల్లె వాతావరణంలో పంట పండించే విధానాన్ని రైతుల వేషధా రణతో విద్యార్థులు చూపించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు, మౌనిక రావు, అజిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలి

జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహించనున్న అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. గురువారం పట్ట ణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాయలంలో కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన సెక్టోరల్ అధికారులతో ఎన్నికల విధులు, విధానాల గురించి శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా సెక్టోరియల్ అధికారులు అనుసరించాల్సిన విధి విధాలను వివరించారు. ఆయా సెక్టార్ల పరిధిలో పోలింగ్ స్టేషన్లను సందర్శించి పరిశీలన జరపాలన్నారు. కనీస వసతులు, మ్యాపింగ్ తదితర పనులు పర్యవేక్షించాలన్నారు. ఉన్నతాధికారులతో సమాచార లోపం లేకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. సెక్టార్ మ్యాపింగ్‌తో పాటు రూట్ ప్లాన్ తదితర అంశాలతో సమగ్ర నివేదికను రెండు రోజుల్లో రిటర్నింగ్ అధికారులకు అందిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్, రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్ డాక్టర్ పడాల తిరుపతి పాల్గొన్నారు.

బల్దియా చైర్ పర్సన్ పదవి దక్కేదెవరికో..?

● కౌన్సిలర్లతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం
● ఏకాభిప్రాయం కోసం కదిపిన పావులు

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 22: జగిత్యాల బల్దియా చైర్ పర్సన్ పదవి కోసం ప్రభుత్వం ఇటీవల నోటి ఫికేషన్‌ను జారీ చేయడంతో చైర్ పర్సన్ పదవి ఎవరికి దక్కుతుందోనని అంతటా ఉత్కంఠ నెలకొంది. ఈ నెల 28న ముహూర్తం కూడా ఫిక్స్ చేసి కౌన్సిలర్లకు నోటీసులు జారీ చేసింది. దీంతో పదవిని ఆశి స్తున్న ఆశావాహులు ఎవరికి వారు మద్దతు కోసం కౌన్సిలర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. బీఆర్ఎస్ పార్టీకే మెజారిటీ ఉన్నప్పటికీ పదవి చేజారకుండా ఉండేందుకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ తాజాగా కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏకాభిప్రాయం కోసం పావులు సైతం కదిపారు. పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లతో ఎమ్మెల్యే బల్దియా చైర్ పర్సన్ పదవి ఆశిస్తున్న వారితో మంతనాలు జరిపారు. మెజారిటీ కౌ న్సిలర్లు ఏకాభిప్రాయానికి వచ్చినప్పటికీ ఒకరు సమావేశానికి హాజరుకాక పోవడంతో కొంత సందేహంగా మారింది. దీంతో పదవిని ఆశిస్తున్న ఓ కౌన్సిలర్ భర్త కౌన్సిలర్ కుటుంబ సభ్యులను గోవా క్యాంపునకు తరలించేందుకు సిద్ధమయ్యాడు. పదవి ఆశిస్తున్న మరో కౌన్సిలర్ భర్త హైదరాబాద్ కేంద్రంగా పావులు కదుపుతున్నాడు. ఇప్పటికే అధికార బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లకు కొంత మొత్తం నగదును కూడా ఇచ్చినట్లు తెలిసింది. దీనికి తోడు కాంగ్రెస్, బీజేపీ, ఇండిపెండెంట్ కౌన్సిలర్ల మద్దతు ఉందని పేర్కొంటూ ఎవరికి వారే క్యాంపు రాజకీయాలకు తెర లేపారు. ఈ నెల 14న వైస్ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో తాజాగా చైర్ పర్సన్ పదవికి నోటిఫికేషన్ జారీ అయ్యింది. దీంతో చైర్ పర్సన్ ఎన్నికను నిర్వహించేందుకు కలెక్టర్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నోటిఫికే షన్ జారీ చేశారు. ఈ నెల 28న 11 గంటలకు నిర్వహించనున్న ఎన్నికకు హాజరు కావాలని కౌన్సిల్ సభ్యులకు నోటీసులు జారీ చేసింది.



జగిత్యాల బల్దియా కార్యాలయం

క్యాంపు రాజకీయాలకు తెరలేపిన ఆశావహులు..

నూతన చైర్ పర్సన్ పదవిని చేపట్టేందుకు ఆశావహులు చేపట్టిన ప్రయత్నాలు ఊపందుకున్నాయి. చైర్ పర్సన్ పదవి బీసీ మహిళకు కేటాయించడంతో పోటా పోటీగా మారింది. గతంలో చైర్ పర్సన్ కోసం పోటీ పడి బంగపడ్డ 39 వార్డు కౌన్సిలర్ సమిండ్ల వాణి, తాజాగా పోటీ పడుతున్న 36వ వార్డు కౌన్సిలర్ అడువాల జ్యోతి, 7వ, వార్డు కౌన్సిలర్ వల్లెపు రేణుక తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

ఈ సారి ఏలాగైనా చైర్ పర్సన్ పదవిని కైవసం చేసుకోవాలని పావులు కదుపుతున్నారు. ఈ ముగ్గిరితో ఎమ్మెల్యే చర్చలు జరిపి ఏకాభిప్రాయం కుదిర్చినప్పటికి క్యాంపు రాజకీయా లకు తెరలేపడం చర్చానీయంశంగా మారింది.

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

గీత కార్మికుడికి గాయాలు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 22: మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు చిలివేరి రాజమల్లయ్య గురువారం తాటి చెట్టుపై నుంచి పడి తీవ్రగాయాలపాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిలివేరి రాజమల్లయ్య వృతిరీత్య కల్లు గీస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇదే క్రమంలో కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. ప్రమాదంలో రాజమల్లయ్య కుడికాలుకు తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తరలించారు.

తాత్కాలిక రోడ్డును పరిశీలించిన విప్ ఆది శ్రీనివాస్



రోడ్డును పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యేఆది శ్రీనివాస్

చందుర్తి, ఫిబ్రవరి 22: చందుర్తి నుంచి మోత్కురావుపేట వెళ్లే రహదారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న మహాశివరాత్రి జాతరకు జగిత్యాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక రోడ్డు మరమ్మతు పనులను చేపట్టగా పనులను పరిశీలించారు. స్థానిక నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ రోడ్డు ద్వారా వచ్చే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, నాయకులు పొద్దుపొడుపు లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

నాటక రంగ ప్రముఖుడు రాజేశం మృతి



రాజేశం(ఫైల్)

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 22: భగత్‌నగర్‌లో నివాసం ఉంటున్న నాటక రంగ ప్రముఖుడు మ్యాడారం రాజేశం (65) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన రాజేశం వృత్తి రీత్యా లోయర్ మానేరు డ్యాం క్యాంపులో ట్రెసర్‌గా, డ్రాఫ్ట్ మెన్‌గా, జెటీఓగా పనిచేశారు. నాటక రంగంపై ఆసక్తితో ఎల్ఎండీలో తిమ్మాపూర్ గ్రామ నవోదయ సమితి కళాకా రులతో, నీటిపారుదల శాఖ ఉద్యోగి గోపన్నతో కలసి శ్రీవేంకటేశ్వర కళా సమితిని ప్రారం భించారు. రాజేశం మృతి పట్ల జిల్లా సాంస్కృతిక సంస్థల, కళాకారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు వైఎస్ శర్మ, గజ్జె లక్ష్మణ్, కుమార్ మహర్షి, అనిల్‌కుమార్‌గౌడ్, జి కృపాదానం, జి రఘువీర్‌సింగ్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురి మృతి

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 22: ఉమ్మడి జిల్లా పరిధిలో గురువారం వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. కరీంనగర్ రూరల్ మండలం వల్లంపహాడ్ గ్రామానికి చెందిన కొత్తూరి మోహన్(19) అక్కడికక్కడే మృతి చెందాడని రూరల్ పోలీసులు తెలిపారు. మోహన్ తన ద్విచక్ర వాహనంపై బుధవారం రాత్రి 11:30 గంటలకు వల్లంపహాడ్‌లోని తన ఇంటి నుంచి కిరాణం షాపునకు వెళ్తుండగా ఎదురుగా రాంగ్‌రూ ట్‌లో వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో మోహన్ తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి కొత్తూరి రవి ఫిర్యాదుతో కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బసంత్‌నగర్ టోల్ ప్లాజా వద్ద..

పాలకుర్తి, ఫిబ్రవరి 22: మండలం పరిధిలోని బసంత్‌నగర్ టోల్ ప్లాజా వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. బసంత్‌నగర్ ఎస్సై ఆర్ స్వామి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఎంఎ ఖదీర్(53) రామగుండం ట్రెజరరి కార్యాలయంలో సబ్ ఆర్డినేట ర్‌గా విధులు నిర్వ హిస్తున్నాడు. రోజు మాది రిగానే పెద్దపల్లి నుంచి రామగుండంకు ద్విచక్రవాహనం (టీఎస్ 02ఈసీ 7358)పై వెళుతున్నాడు. ఆ సమయం లో టోల్‌గేట్ వద్ద ఓ లారీ నిలిపి ఉంది. అదే సమ యంలో మరో లారీ (టీఎస్ 01 యూబీ 3847) పెద్దపల్లి నుంచి గోదావరిఖని వైపు వెళ్లుతోంది. ఒక లారీ నిలిపి ఉండడం మరోలారీ పక్కనుంచి వేగంగా దూసుకొచ్చింది. దీంతో బైక్‌పై ఉన్న ఖదీర్‌ను లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో ఖదీర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా రోడ్డు ప్రమాదానికి కారణమైన రెండు లారీలను స్వాధీనం చేసుకొని డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్సై తెలిపారు.

ధర్మపురిలో వివాహిత..

ధర్మపురి, ఫిబ్రవరి 22: ధర్మపురి పట్టణంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలో తొట్ల గంగవ్వ(55) అనే మహిళ గురువారం రాత్రి మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక లక్ష్మీనరసింహ కాలనీకి చెందిన గంగవ్వ సమీపంలో గల సమ్మక్క-సారలమ్మ దర్శనం కోసం వెళ్లింది. తిరుగు ప్రయాణంలో వెనుక వైపు నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. ఈ ప్రమాదంలో గాయపడ్డ మరొక రిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గంగవ్వకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై ఉదయ్‌కుమార్ పరిశీలించారు.

కరీంనగర్‌లో ఆటో డ్రైవర్..

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 22 : కరీంనగర్‌లోని సన్‌రైజ్ ఆసుపత్రి చౌరస్తాలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో హుస్సేనిపురకు చెందిన ఆటో డ్రైవర్ ఎండీ అఫ్జలొద్దీన్(45) మృతి చెందాడని రెండో ఠాణా పోలీసులు తెలిపారు. కొత్తపల్లిలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు విద్యార్థులను తీసుకువెళుతూ సన్‌రైజ్ ఆసుపత్రి చౌరస్తాలో ఒక స్కూటీని తప్పించబోయి ట్రాఫిక్ స్టాండ్‌ను ఢీకొట్టాడని తెలిపారు. అఫ్జలొద్దీన్ తలకు, చేతులకు తీవ్రగాయాలు కాగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కారు ఢీకొని రైతు ..

కథలాపూర్, ఫిబ్రవరి 22: మండలంలోని కలికోటలో బుధవారం రాత్రి మిరప తోటకు కాపలా వెళ్తున్న రైతును కారు ఢీకొట్టిన ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కోలి నరసింహారెడ్డి (55) అనే రైతు తన మిరప తోట వద్దకు కాపలా నిమిత్తం వేములవాడ - కోరుట్ల రోడ్డు వెంట నడిచి వెళ్తున్నాడు. కోరుట్ల నుంచి రుద్రంగి వైపు వెళ్తున్న కారు నరసింహారెడ్డిని అతివేగంతో ఢీకొట్టింది. కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలు కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. అటువైపుగా వెళ్తున్న వాహనదారులు చికిత్స నిమిత్తం కోరుట్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలి స్తుం డగా మార్గమధ్యలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రుద్రంగికి చెందిన కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని యువకుడు..

కోరుట్ల, ఫిబ్రవరి 22: పట్టణ శివారులోని జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెట్‌పల్లి పట్టణానికి చెందిన కొమురపల్లి రాకేష్ (35) అనే యువకుడు మెట్‌పల్లి వైపు వెళుతున్నాడు. పట్టణ శివారులోని కావేరి గార్డెన్ వద్ద నాగులపేట గ్రామం నుంచి ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టింది. దీంతో రాకే ష్ తీవ్రగాయాలై సంఘటన స్థలంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదే హాన్ని కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి మార్చురీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఒకే భూమిని పలువురికి విక్రయించిన కేసులో ముగ్గురి అరెస్ట్

తిమ్మాపూర్, ఫిబ్రవరి 22: మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో ఒకే భూమిని పలువురికి విక్రయించి మోసగించిన ముగ్గురు వ్యక్తులను ఎల్ఎండీపోలీసులు గురువారం సాయంత్రం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎల్ఎండీ ఎస్సై చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇందిరానగర్ గ్రామంలోని సర్వే నంబరు 752/బీలో 600చదరపు గజాల(నాలుగు ప్లాట్లను) భూమిని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌కు చెందిన రంగు వెంకటాచారి కొనుగోలు చేశాడు. ఈ భూమిని కరీంనగర్‌లోని కార్ఖానగడ్డకి చెందిన నజీర్ అహ్మద్ ఖాన్ పేర ఉంది. కరీంనగర్‌లోని అహ్మద్ పురకి చెందిన మొహ్మద్ సిరాజుద్దీన్ పేర జీపీఏ హోల్డర్‌గా ఉన్నాడు. ఈ భూమి తన పేర అగ్రిమెంట్ ఉన్నదని తిమ్మాపూర్ కి చెందిన శ్రీరామోజు శ్రీనివాస్ చెప్పి వెంకటచారితో 10 లక్షల,95వేల రూపాయల ధర చెసుకున్నాడు, ఇందుకు గాను అదే రోజు వెంకటాచారి నుంచి 1,95వేల రూపాయలు అడ్వాన్స్ శ్రీరామోజు శ్రీనివాస్ తీసుకున్నాడు. 2013లో జనవరిలో మిగతా డబ్బులు చెల్లించి వెంకటచారి రిజిస్ట్రేషన్ చెయించుకున్నాడు. అనంతరం 2022 మార్చిలో వెంకటచారి తను కొనుగోలు చేసిన భూమి వద్దకు వెళ్ళి చదును చేస్తుండగా నన్నపరాజు నరేందర్ రాజు అక్కడికి చేరుకొని అడ్డుకున్నాడు. తను అ భూమిని దాసరి స్వాతి అనే వారి వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను చూపించాడు. స్వాతి 2013లో కప్ప మోహన్ సింగ్ అనే వ్యక్తి నుండి కొనుగోలు చేసినట్లు నరేందర్ రాజు దస్తావేజులను చూపించాడు. దీంతో అవాక్కయిన వెంకట చారి తను మోసపోయినట్లు, ఒకే భూమిని పలువురికి రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించి ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో శ్రీరామ శ్రీరామోజు శ్రీనివాస్, నజీర్ అహ్మద్, జీపీఏ అయిన మహమ్మద్ సిరాజుద్దీన్‌పై ఫిర్యాదు చేశాడు. బాధితుడు వెంకట చారిని చంపుతామని బెదిరింపులకు పాల్పడినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై చేరాలు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తాకితే మాడిమసై పోతారు

- ప్రతిపక్షాలు ఆత్మ విమర్శ చేసుకోవాలి - మంత్రి పొన్నం ప్రభాకర్



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 22: ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్ను కు న్న తమ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాల్చేస్తాం, కూల్చేస్తామంటూ ప్ర తిపక్షాలు అవాకులు, చవాకులు పేలుతున్నాయని, తమ ప్రభుత్వా న్ని తాకితే మాడిమసై పోవడం ఖాయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఆయన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రేకుర్తి సమ్మక్క-సారలమ్మ గద్దెలను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఈసందర్భంగా డీసీసీ అధ్య క్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారా యణతో కలిసి మీడియాతో మాట్లాడారు. రెండు నెలల ప్రజా ప్రభుత్వం పై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు పన్నుతు న్నాయని మండి పడ్డారు. ఇతర రాష్ట్రాల్లో బీజేపీ నియంతృత్వ ధోరణితో వ్యవహరి స్తోందని, తెలంగాణాలో బీజేపీ ఆటలు సాగవని పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 70 రోజులు కాకముం దే ఓపిక కోల్పోయి స్పష్టత లేక మాట్లా డుతున్నారని, గత ప్రభుత్వాలు ఆత్మవి మర్శ చేసుకోవలసిన అవసరముందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందని అన్నారు. కేసీఆర్ సహకారంతో కిషన్‌రెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యారని, అసలు బండి సంజయ్ కుమా ర్‌ని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి ఎందుకు తప్పించారో తెలుపాలని ప్రశ్నించారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, మార్చిలో మరో రెండు సంక్షేమ పథకాలను తప్పక అమలు చేస్తామని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ప్రభుత్వానికి ప్రజలకు ఉపయోగపడే సలహాలు, సూ చనలు ఇస్తు బాగుంటుందని సూచిం చారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

● ఆలయ అభివృద్ధికి సహకారం

శంకరపట్నం: శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీమత్స్యగిరీం ద్రస్వామి ఆలయాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని కొత్తగట్టు శ్రీమత్స్యగి రీంద్రస్వా మిని గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణతో కలిసి మంత్రి పొన్నం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, పాలకవర్గ సభ్యులు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి వారికి ఆశీర్వాదం అందించారు. అనంతరం మంత్రి పొన్నం విలేకరులతో మాట్లాడారు. భక్తులకు సౌకర్యార్థం దేవుడిఆశీస్సులతో మిగిలి ఉన్న పనులను పూర్తి చేస్తామన్నారు. కొత్తగట్టు గుట్టపైన భక్తుల సౌకర్యార్థం తాగునీరు సమస్యను తీర్చడం కోసం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, పీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాచరిక పాలనకు గుణపాఠం

- బీఆర్ఎస్ ప్రభుత్వంలో స్కీంలు స్కాంలకే - కాంగ్రెస్ నాయకుడు, కుల సంఘాల జేఏసీ చైర్మన్ కాంతం



మాట్లాడుతున్న గజ్జెల కాంతం

కరీంనగర్ అర్బన్, ఫిబ్రవరి 22: తెలంగాణ సెంటి మెంట్‌ను అడ్డుపెట్టుకుని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పదేళ్ల రాచరిక పాలనకు ప్రజలు విసిగిపోయి అసెంబ్లీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పారని సీనియర్ కాం గ్రెస్ నాయకుడు, కుల సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం అన్నారు. కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అనలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడటం అర్థరహితమన్నారు. కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్‌లు తెలంగాణ ఉద్యమంలో ఏనాడూ జైలుకు వెళ్లలేదని, లాఠీదెబ్బలు తిన లేదని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్షతో, హరీష్‌రావుకు అగ్గిపెట్ట దొరక లేదని యువతను రెచ్చగొట్టడం మూలంగా శ్రీకాంతాచారితో పా టు 12 వందల మంది ఆత్మహత్య లు చేసుకు న్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ ప్రాజెక్టు లతో కేసీఆర్, హరీష్‌రావులు లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపిం చారు. బీఆర్ఎస్ స్కీంలు స్కాంల కోసమేనని, కాంగ్రెస్ స్కీంలు మాత్రం రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసమని ఆయన అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానం కోసం కాంగ్రెస్‌పార్టీ నుంచి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నానని, అధిష్ఠానం ఆదేశిస్తే పోటీ చేస్తానని గజ్జెల కాంతం తెలిపారు. సమా వేశంలో తెలంగాణ అంబేద్కర్ యు వజన సంఘం జిల్లా అధ్యక్షులు సముద్రాల అజయ్, నాయకులు దండి గణేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శిశువు అపహరణ కేసులో వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 22: కరీంనగర్ జిల్లా ఆసుపత్రిలో గల మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఈనెల 18న జరిగిన శిశువు అపహరణ ఘటనలో అధికారులు కొరడా ఝుళిపించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెట్ డాక్టర్ వీరారెడ్డి ఈ సంఘనపై విచారణ జరిపించారు. సిబ్బంది నిర్లక్ష్యంతోనే శిశువు అపహరణ జరిగినట్లు విచారణలో తేలడంతో బాధ్యులపై చర్యలకు ఉపక్రమించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవ హరించిన 10 మంది నర్సింగ్ సిబ్బంది, ముగ్గురు సెక్యూరిటీ సిబ్బందికి షోకాజ్ నోటీసు లు జారీ చేశారు. వారం రోజుల్లో సమాధానం చెప్పాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

మల్లాపూర్, ఫిబ్రవరి, 22: మండలంలోని సిర్పూర్ గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను బుధవారం రాత్రి ఎస్సై కిరణ్‌కుమార్ పట్టుకున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సిర్పూర్ గ్రామ శివారులో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. అదే సమయంలో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్ప దంగా వెళ్తున్న వాహనం(ఏపీ16టీజీ7036) తనిఖీ చేయగా 15క్వింటాల రేషన్ బియ్యం తరలిస్తుండడాన్ని గుర్తించారు. వారిని విచారించగా మండలంలో సేక రించిన రేషన్ బియ్యా న్ని మెట్‌పల్లికి తరలిస్తున్నట్లు వారు తెలిపారు. వారిని అదుపు లోకి తీసుకొని వాహనం, బియ్యం స్వాధీనం చేసుకొని ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భూ కబ్జా కేసులో మరొకరి అరెస్టు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 22: నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి భూ కబ్జాకు పాల్పడ్డారనే ఆరోపణలపై గురువారం మరొకరిని అరెస్టు చేశారు. రెండు రోజుల కిందట 9 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు అదే రోజు నందెల్లి మహిపాల్‌ను అరెస్టు చేశారు. ఈ కేసులో గట్టుబూత్కూరు మాజీ సర్పంచ్ గంగాధర కనుకయ్యను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కనకయ్యను కరీంనగర్ కోర్టులో హాజరుపరచగా జడ్జి 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కనుకయ్యను పోలీసులు జైలుకు తరలించారు.

వైభవంగా శ్రీలక్ష్మీనృసింహుడి కల్యాణం

- పెద్దఎత్తున భక్తుల రాక- హాజరైన ఎమ్మెల్యే దంపతులు

కొడిమ్యాల, ఫిబ్రవరి 22: మండలంలోని నల్లగొండ గ్రామ శివా రులోని లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అశ్వ వాహనంపై శ్రీలక్ష్మీనృసింహస్వామి వారలను భాజ భజంత్రీలతో, మంగళ వాయి ద్యాలతో ఆలయ చైర్మన్ సత్యనారాయణరావు దంపతులు, కుటుంబ సభ్యులు, ఈవో వి అనూష మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు ఎదుర్కొని కల్యాణ వేదిక వద్దకు తీసు కువచ్చారు. అనంతరం వేలాది మంది భక్తుల సమక్షంలో నృసింహ స్వామి కల్యాణం వైభవంగా అర్చకులు శ్రీనివాసాచార్యులు, రజినీ కాంతాచార్యులు, మనోజ్‌కుమారాచార్యులు, యాగ్నికులు శ్రీనాథాచా ర్యులు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవానికి చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంరూపాదేవి, జడ్పీటీసీ ప్రశాంతి హాజరయ్యారు. ఎమ్మెల్యే వెంట బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు, పూడూర్ సింగిల్ ఉపాధ్యక్షుడు రమేష్, మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు. కొడిమ్యాల ఎస్సై ఎస్. సందీప్ ఆధ్వ ర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రూ. లక్ష 28వేల ఆదాయం..

నల్లగొండలో గురువారం నిర్వహించిన శ్రీలక్ష్మీనృసింహస్వామి కల్యాణానికి లక్ష 28వేల 996రూపాయలు సమకూరినట్లు ఆలయ ఈవో అనూష తెలిపారు. ఆలయంలో వేలం, ఆలయం నుంచి అమ్మిన టిక్కెట్లు, దాతలు స్వామి వారికి చదివించిన కట్నాల ద్వారా ఈ నగదు సమకూరినట్లు ఈవో తెలిపారు.



స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

సహకార బ్యాంకుల అభివృద్ధికి సహకరించాలి

- ప్రభుత్వ, స్థానిక సంస్థలు ఖాతాలు తెరవాలి - నాఫ్స్ కాబ్ ప్రాంతీయ సమావేశంలో తీర్మానం



కర్ణాటక సీఎంను సన్మానిస్తున్న నాఫ్స్ కాబ్ చైర్మన్ రవీందర్‌రావు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 22: సహకార బ్యాంకుల్లో ప్రభుత్వ, స్థానిక సంస్థల, దేవాదాయశాఖ కరెంటు ఖాతాలను తెరిచి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరుతూ నాఫ్స్ కాబ్ ప్రాంతీయ సమావేశంలో తీర్మా నించారు. గురువారం బెంగుళూరులో రాష్ట్ర సహకారశాఖ మంత్రి కె.రాజన్న సౌజన్యంతో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అధ్యక్షతన నాఫ్స్‌కాబ్ ప్రాంతీయ సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ముఖ్య అతిథిగా హాజరైనట్లు రవీందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. సహకార బ్యాంకుల ద్వారా మొత్తం క్రెడిట్‌లో ప్రస్తుతం ఉన్న 13శాతం నుంచి 50శాతానికి వాటాను 2022 నుంచి 2047 వరకు చేరుకునేందుకు తగు ప్రణాళికలు రూపొందించాలని చర్చలు చేసినట్లు తెలిపారు. జిల్లా బ్యాంకుల వ్యాపారాన్ని విస్తరించుట, వ్యవసాయంతో పాటుగా ఇతర వాణిజ్య కార్యకలాపాలకు రుణాలు మంజూరు చేయడం, డిపాజిట్ల సేక రణ, సహకార సంఘాల ద్వారా వ్యాపార కార్యకలాపాలు విస్తరించుట తదితర అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల రాష్ట్ర సహకార బ్యాంకుల అధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్లు, జిల్లా అధ్యక్షులు, సీఈవోలు, కర్ణాటక బ్యాంకు రాష్ట్ర అధ్యక్షుడు, నాఫ్స్‌కాబ్ ఎండీ బీమ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య

ధర్మపురి, ఫిబ్రవరి 22: ధర్మపురి మండలంలోని చిన్ననక్కల పేట గ్రామానికి చెందిన బోర్లకుంట రాజన్న (50) అనే వ్యక్తి క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకు న్నట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. కొద్ది రోజులుగా రాజన్న మతి స్థిమితం లేక ఇంటి వద్దనే అన్న పెద్దపోశం వద్ద ఉంటున్నాడు. గురువారం ఉదయం పెద్దపోశం ధర్మపురి మార్కెట్‌కు పని నిమిత్తం వెళ్లాడు. పని ముగించుకుని ఇంటికి వచ్చి చూసే సరికి క్రిమిసంహారక మందు తాగి రాజన్న మృతి చెంది ఉండటాన్ని గుర్తించాడు. అన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 22: పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన పెగడ దేవక్క (53) అనే మహిళ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంట్లో సమ్మక్క సారలమ్మ పండుగ నిర్వహణ విషయంలో కుటుంబ సభ్యులతో గొడవపడింది. దీంతో క్షణికావేశంలో దేవక్క ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది. స్థానికులు గమనించి పెద్దపల్లి ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి సోదరుడు రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్ నగర్ ఎస్సై స్వామి తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం ఆగదు

భగత్‌నగర్, ఫిబ్రవరి 22: పేదలకు ఇళ్ల స్థలాలు వచ్చేంత వరకు పోరాటం ఆగదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏపీ రమణ, కరీంనగర్ జిల్లా సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. జగిత్యాలలో ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లి గురువారం కరీంనగర్ జిల్లా జైలు నుంచి విడుదలైన నాయకులకు సీపీఎం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ భూమి లో వందలాది ఎకరాల్లో 15వేల మంది పేదలతో భూ పోరాటం చేసిన నాయకులు 38 రోజుల పాటు జైలులో ఉన్నారన్నారు. పేదలకు ఇళ్లు, స్థలాలు దక్కేంత వరకు సీపీఎం ప్రజా సంఘాలను కలుపుకుని ఐక్యంగా ఉద్యమి స్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్రనాయకులు పుప్పాల శ్రీకాంత్, గోరెంకల నర్సింహ, వర్ధవెంకట్‌రెడ్డి గీట్ల ము కుంద రెడ్డి, డి నరేష్‌పటేల్, లెల్లల భవాని, కొప్పుపద్మ, జిరమేష్, చంద్రయ్య, వెంకటా చారి, రఫీక్, వినోద్, గుజ్జల శ్రీకాంత్, నవీన్, గణేష్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



జైలు నుంచి విడుదలైన వారికి స్వాగతం పలుకుతున్న సీపీఎం నాయకులు

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 22: మోతాదుకు మించి అధి కంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసుల తనిఖీలలో పట్టుబడి ఇద్దరు వాహనదారులకు కరీంనగర్ మెజిస్ట్రేట్ జైలు శిక్ష, జరిమానా విధించినట్లు కరీంనగర్ ట్రాఫిక్ ఏసీపీ ఎండీ సర్వర్ తెలిపారు. ఒకరికి 10 రోజు లు, మరొకరికి 3 రోజుల జైలు శిక్ష లేదా ఇద్దరికి కలిపి మొత్తం 3,500 రూపాయల జరిమానా విధించినట్లు తెలి పారు. మరో ముగ్గురు వాహనదారులకు 5,500 రూపా యల జరిమానా విధించినట్లు తెలిపారు.

రోడ్డుప్రమాదం చేసిన వ్యక్తికి రిమాండ్

ముస్తాబాద్, ఫిబ్రవరి 22: రోడ్డు ప్రమాదం చేసి ఒకరి మృతికి కారణమైన వ్యక్తిని అరెష్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ముస్తాబాద్ ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. రెండు రోజుల క్రితం ముస్తాబాద్ నుంచి లింగన్నపేటకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా తుర్కపల్లె గ్రామానికి చెందిన ఆనంద్ ఎదురుగా ఆటోతో వచ్చి ఢీకొట్టాడు. ఈ ఘటనలో నర్సింలు మరణించగా దేవయ్య తీవ్రంగా గాయపడ్డాడు. మృతికికారణమైన ఆనంద్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.


రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

- ఒకరి పరిస్థితి విషమం

మానకొండూర్, ఫిబ్రవరి 22: మండలంలోని చెంజర్ల గ్రామ శివారు కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకు లకు తీవ్రగాయాలు అయ్యాయి.చెంజర్ల గ్రామంలోని దా ణా కంపెనీలో పని చేస్తున్న మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన ప్రశాంత్ (40) శంకరపట్నం మండ లంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన ప్రసాద్ (43) అనే ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై చెంజర్లపై వస్తు న్నారు. కరీంనగర్ నుంచి వరంగల్ వైపు వెళుతున్న లారీ ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది కరీంనగర్‌లోని ప్రైవే టు ఆసుపత్రికి తరలించారు. ప్రసాద్ పరిస్థితి విషమం గా ఉందని 108 ఈఎంటీ చిరంజీవి, పైలెట్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొని ఇద్దరికి గాయాలు

చందుర్తి, ఫిబ్రవరి 22: ఎదురుగా వస్తున్న ఓ కారును తప్పించబోయిన ఓ ద్విచక్రవా హనదారుడు రోడ్డ పక్కన చెట్టును ఢీకొనడంతో యువతి, యువకుడికి గాయాలైన సంఘటన చందుర్తి మండలం బండపల్లి, ఎనగల్ గ్రామాల మధ్య గురువారం జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. బండపల్లి గ్రామంలో కార్మికులకు వైద్య సేవలు అందించి తిరిగి వేములవాడకు బైక్ పై వస్తున్న అభిషేక్ (26) నీలోఫర్ (25) అనే వైద్య మిషన్ శాఖలో పనిచే స్తున్న యువతీయువకులు ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి చెట్టుకు ఢీకొన్నారు. ఇద్దరికీ తీవ్ర గాయా లు కావడంతో చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో వేము లవాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.



జన సంద్రమైన జంపన్నవాగు పరిసర ప్రాంతాలు

శిగాలూగుతున్న వనం



చిలుకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకువస్తున్న పూజారులు



సమ్మక్కకు మొక్కుగా గొర్రెపిల్లను ఎదుర్కోలు ఇస్తున్న భక్తుడు



- మేడారం జాతరకు పోటెత్తుతున్న భక్తులు
- గద్దెపైకి సమ్మక్క రావడంతో జోరుగా మొక్కులు
- ప్రశాంతంగా ముగిసిన అద్వితీయ ఘట్టం
- పతాక స్థాయికి 'వన' సంరంభం
- కిటకిటలాడిన తల్లుల గద్దెలు

ఆంధ్రజ్యోతి వన-జన జాతర February 21-24 2024

మేడారం బృందం, ఫిబ్రవరి 22: సమ్మక్క - సారలమ్మ జాతరతో వనం శిగాలూగుతోంది. మేడారం భక్తిపారవశ్యంతో మురిసిపోతోంది. మహాజాతరలో తొలిరోజైన బుధవారం అర్ధరాత్రి సారలమ్మ గద్దెపై కొలువు దీరగా.. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. రెండోరోజైన గురువారం ఉదయం నుంచి జరిగిన ప్రత్యేకపూజల అనంతరం మాఘశుద్ధ పౌర్ణమి వెలుగుల్లో చిలుకలగుట్ట నుంచి జనంలోకి వచ్చిన సమ్మక్క.. గద్దెపై కొలువుదీరారు. ఆ అమ్మ ఆగమనంతో జాతర పతాకస్థాయికి చేరింది. తల్లిని దర్శించుకునేందుకు ఎదురుచూసిన లక్షలాది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ప్రస్తుతం మేడారం పరిసరాల్లో కోటి మందికిపైగా భక్తులు విడిది చేసి ఉన్నారు. శుక్రవారం భక్తుల రాక రెట్టింపు కానుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఎటుచూసినా ఇసుకేస్తే రాలనంత జనంతో మేడారం.. పుణ్యస్నానాలు చేసే వచ్చే భక్తులతో జంపన్నవాగు తీరం.. తల్లులను దర్శించుకుంటున్న భక్తులతో గద్దెల ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి.

గద్దెపైకి సమ్మక్క

గురువారం రాత్రి సమ్మక్క గద్దెపైకి చేరుకోవడంతో జాతరలో ఓ అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. ఉదయమే పూజారులు మేడారంలోని సమ్మక్క గుడిలో సమ్మక్కను తరలించే ప్రక్రియను ప్రారంభించి.. ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత పూజారుల బృందం అడవికి వెళ్లి కంకవనాన్ని తీసుకురాగా.. ఈ తంతులో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. కంకవనాన్ని సమ్మక్క గద్దెపై ఉంచి పూజలు చేశారు. సాయంత్రం సుమారు 5 గంటలకు ప్రధాన పూజారి కొక్కెర క్రిష్ణయ్య నేతృత్వంలో పూజారుల బృందం చిలుకల గుట్టకు బయలు దేరింది. మధ్యలో క్రిష్ణయ్య ఒక్కరే సమ్మక్క స్థావరం వద్దకు వెళ్లి పూజలు చేశారు. తల్లి కుంకుమ భరిణె రూపాన్ని తీసుకొని కిందకు చేరుకున్నారు. ఈ క్రమంలో ములుగు ఎస్పీ శబరీష్ గాల్లోకి కాల్పులు జరిపి వందనం సమర్పించారు. మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరీష్, ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. రోప్ పార్టీ బలగాల సాయంతో పూజారులు సమ్మక్కను మేడారం గద్దెకు తోడ్కొని వచ్చారు. ఈ క్రమంలో భక్తులు పలు చోట్ల కోళ్లు, మేకలను బలి ఇచ్చారు. గద్దెల వద్ద సమ్మక్కను ప్రతిష్ఠించిన అనంతరం ప్రత్యేక పూజలు చేసి ఆ తర్వాత భక్తులకు దర్శనానికి అనుమతిచ్చారు. అయితే బుధవారమే సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజు గద్దెలపైకి చేరుకోగా.. సమ్మక్క రాకతో జాతరకు పరిపూర్ణత వచ్చింది. సమ్మక్క వన ప్రవేశం జరిగే శనివారం సాయంత్రం వరకు భక్తులు మొక్కులు చెల్లించుకోనున్నారు.





సమ్మక్క గద్దె



క్యూలైన్లలో భక్తుల రద్దీ







ప్రముఖుల రాక

గురువారం పలువురు ప్రముఖులు మేడారాన్ని సందర్శించారు. కేంద్ర సాంస్కృతిక వ్యవహారాలు, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు తల్లులను దర్శించుకున్నారు. మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత తదితరులు మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, సీఎం వేముల రేవంత్ రెడ్డి తదితరులు మేడారానికి వస్తున్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, ఫిబ్రవరి 22: యువత క్రీడల్లో రాణించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు. దొరిశెట్టి శంకరమ్మ, దొరిశెట్టి సతీష్‌ల జ్ఞాపకార్థం మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దొరిశెట్టి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మపురి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో 73 టీంలు పాల్గొన్నాయి. మొదటి బహుమతి రూ.50 వేలతో పాటు ట్రోఫీని గంధ్ర విష్ణువర్ధన్‌రావు టీం గెలుచుకోగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా నగదును దొరిశెట్టి వెంకటయ్య అందజేశారు. రన్నర్‌గా నిలిచిన వెల్గటూర్ జట్టుకు రూ.25 వేల నగదును విష్ణువర్ధన్‌రావు అందజేశారు. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్‌గా నిలిచిన వారికి రాజక్కపల్లి మాజీ సర్పంచ్ బోడకుంటి రమేష్ జ్ఞాపికలు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన కాంపెల్లి సాయికి దొరిశెట్టి మల్లేశం జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడ రాంరెడ్డి, క్రిష్టారెడ్డి, జూపాక కుమార్, సత్యం, మహేష్, తిరుపతి పాల్గొన్నారు.

ధర్మపురి అసెంబ్లీ బీజేపీ సన్నాహక సమావేశం

ధర్మపురి, ఫిబ్రవరి 22: ధర్మపురి పట్టణంలోని శ్రీ కర్నె అక్కపెల్లి కళ్యాణ మండపంలో అసెంబ్లీ స్థాయి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు, అసెంబ్లీ ప్రభారీ కోమల ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణరావు మాట్లాడుతూ ఈ నెల 25న విజయ సంకల్ప యాత్ర ధర్మపురి వస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా సీట్లు సాధించే దిశగా ఈ బస్సు యాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, మండల అధ్యక్షులు సంగెపు గంగారాం, పట్టణ అధ్యక్షులు బెజ్జారపు లవణ్, హనుమంతరావు, కొమొరెల్లి, మహేష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కోరుట్ల, ఫిబ్రవరి 22 : విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలు, సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ప్రొజెక్టర్ సహాయంతో .జరుగుతున్న నేరాలను వివరిస్తూ తీసుకోవలసిన జాగత్తలను వివరించారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వ్యవహరించాలని, అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆధార్, బ్యాంక్ అకౌంగ్ వివరాలను ఎవరికి వివరించవద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పోన్ కాల్స్‌పై జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వాసవి, వైస్ ప్రిన్సిపల్ నరేశ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

'పట్టుదలతో లక్షాన్ని సాధించాలి'

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 22 : విద్యార్థులు ఎంచుకున్న లక్షాన్ని పట్టుదలతో చదివి సాధించుకోవాలని మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు హాల్ టికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకరావాలన్నారు. క్రమశిక్షణతో విద్యాభ్యసం చేస్తే మీరు ఎంచుకున్న రంగాల్లో రాణించడం సులభం అవుతుందని పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలి

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 22 : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి అన్నారు. గురువారం పట్టణంలోని నలంద ఓకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోల్ వేడుకలను ఘనంగా జరుపగా ముఖ్య అతీథులుగా ఐఎమ్ఏ అధ్యక్షుడు డాక్టర్ గంగసాగర్‌తో పాటు ఎస్సైలు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షంప జేశాయి. కార్యక్రమంలో పాల్గిన్న ఎస్సై, డాక్టర్‌లను కళాశాల యాజమాన్యం శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాసిన్, ప్రిన్సిపాల్ బిస్మిల్లా, అధ్యాపక బృందం శ్యామల, మనోహర్, గణేష్, కిషోర్, రాజేందర్, ధనుంజయ్, పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చా

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 22 : నియోజకవర్గం సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం మెట్‌పల్లి పట్టణంలోని 26 వార్డులలోని లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక కౌన్సిలర్లతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేకున్నా నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న అందరికి సీఎంఆర్ఎఫ్ వచ్చేలా కృషి చేస్తానన్నారు. ప్రతి పక్షంలో ఉన్న రాష్ట్ర పోరాటం నేర్పిన స్ఫూర్తితోనే నియోజవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి పోరాటం చేస్తానన్నారు. పార్టీల కతీతమైన ప్రజాసంక్షేమమే తన ధ్యేయంగా నియోజక అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఓజ్జెల బుచ్చిరెడ్డి, ధ్యావనపల్లి రాజారాం, మోరపు గంగాధర్, మన్నేఖాన్, నాయకులు షాకీర్, ఓజ్జెల శ్రీనివాస్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోధుర్,ఇబ్రహీంపట్నం, వర్షకొండ, ఏర్దండి, వేములకుర్తి గ్రామాలలో గురువారం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లిలకు అండగా ఉండేందుకే మాజీ సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మీ పథకాన్ని అమలు చేశాడని అన్నారు. అనంతరం మూలరాంపూర్ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న సదర్మాట్ బ్యారేజిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కముటం భారతి, వైస్ ఎంపీపీ నోముల లక్మరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎలాలా దశరథ్‌రెడ్డి, జాజాల జగన్‌రావు, సుమన్, నేమూరి సత్యనారయణ పాల్గొన్నారు.

నారీమన్ మృతిపై న్యాయవాదుల సంతాపం

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 22 : ప్రఖ్యాత న్యాయకోవిధుడు నారీమన్ మృతి పట్ల మెట్‌పల్లి న్యాయవాదుల సంఘం సభ్యులు సంతాపం తెలిపారు. గురువారం న్యాయవాదులు నారిమన్ మృతి పట్ల అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో సభ్యులు రెండు నిమిసాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ న్యాయరంగంలో 70సంవత్సరాలు పూర్తి చేసుకొని భీష్మ పితామహుడిగా గుర్తింపు పొందిన నారీమన్ మరణించడంతో దేశంలో న్యాయవాదులకు తీరని లోటని అన్నారు. న్యాయవాదిగా రచయితగా రాజ్యసభ సభ్యుడుగా దేశానికి అందించిన సేవలకు భారత ప్రభుత్వం 1991లో పద్మభూషణ్, 2017లో విభూషణ్ పుస్కారాలను అందించి గౌరవించిన సాధరణ న్యాయవాదిగా సేవలు అందించిన గొప్ప వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు ఒజ్జేల శ్రీనివాస్, న్యాయవాదులు వెంకటనర్సయ్య, వెంకటస్వామి, లక్ష్మణ్, సుధాకర్, నర్సాగౌడ్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్‌రావు, సుమలత, స్రవంతి, సురక్ష, ప్రవీణ్, భానుమూర్తి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు



పనులను పరిశీలిస్తున్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 22 : గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. గురువారం మండలంలోని చిన్న మెట్‌పల్లి గ్రామంలో మురికి కాల్వ నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణం జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా సీసీ రోడ్డు నిర్మాణం, మురికి కాల్వ నిర్మాణానికి నిధులు మంజూరికి కృషి చేసిన జువ్వాడి కృష్ణారావును సన్మానించి నియోజకవర్గ ఇన్‌చార్జు జువ్వాడి నర్సింగరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సయ్య, నాయకులు కొంతం రాజం, సత్యనారాయణ గౌడ్, తిరుమల గంగాధర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

ఏం సాధించారని విజయ సంకల్ప యాత్ర

● మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల, ఫిబ్రవరి 22: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ తెలంగాణకు, కరీంనగర్ జిల్లాకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ప్రాజెక్టులకు జాతీయ హోదా, రహదారులు, రైల్వేలైన్ ఎలాంటివి సాధించకుండా విజయ సంకల్పయాత్ర నిర్వహించడం విడ్డూరంగా ఉందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. మల్యాలలో గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాలు, రంగాలలో అభివృద్ధి చేస్తే యాత్రలు నిర్వహించాలని ఎన్నికలు వస్తున్నందునే ప్రజలను వంచించడానికి యాత్రలు చేపట్టారని ఆరోపించారు. కొండగట్టు అభివృద్ధికి రూపాయి కూడా తీసుకురాని ఎంపీ సంజయ్ యాత్ర పేరుతో ప్రజలకు అబద్దాలు చెబుతూ కుల, మతాల పేరుతో రెచ్చగొడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు రైతుబంధు, మహిళలకు పింఛన్, పంట రుణమాఫీ, తులం బంగారంతో కల్యాణలక్ష్మి ఇవ్వలేదని పైగా ఎన్నికల ముందు చెప్పిన ఆరు గ్యారంటీలను కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఇస్తామని, రాష్ట్రంలో 17కు 17లోక్‌సభ స్థానాలు గెలిపిస్తేనే అందిస్తామని సీఎం పేర్కొనడం ఆ స్థాయికి తగదని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు కొండపల్కుల రామ్మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్లు సాగర్‌రావు, మధుసూదన్‌రావు, మల్యాల, ముత్యంపేట మాజీ సర్పంచ్‌లు మిట్టపల్లి సుదర్శన్, తిరుపతిరెడ్డి, రాంపూర్ మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, మండల కోఆప్షన్ ఎం.డీ.అజర్, జనగాం శేఖర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కొడిమ్యాల : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో గురువారం కవలల దినోత్సవాన్ని ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. మోడల్ స్కూల్‌లోని కవలలకు ప్రిన్సిపాల్ లావణ్య, ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పెగడపల్లి: ఎంపీడీవోగా జె.పుల్లయ్య ఉద్యోగ నిర్వహణ బాధ్యతలు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. పెగడపల్లి ఎంపీడీవోగా మూడేళ్లకు పైగా పని చేసి ఇల్లందకుంటకు బదిలీపై వెళ్లిన పుల్లయ్యకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

కోరుట్ల రూరల్: కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఎఖీన్‌పూర్ గ్రామ శివారులోని మల్లికార్జున స్వామి దేవాలయ కమ్యూనిటీ హల్ నిర్మాణానికి నిధులు మంజూరు కృషి చేయాలని కోరుతూ నిజామాబాదు ఎంపీ అర్వింద్‌కు గ్రామ బీజేపీ నాయకులు వినతి పత్రంను అందించారు.

కోరుట్ల: పట్టణంలోని జ్ఞాన సరస్వతి, అయ్యప్ప స్వామి సమేత శనేశ్వర దేవాయ వార్షికోత్సవం గురువారం వేదపండితులు పాలెపు రాంశర్మ, వినయ్ శర్మ, కపిల్ శర్మల మంత్రోచ్చారణ మధ్య ఘనంగా సాగింది. దేవాలయంలో అర్చన అభిషేకాలు నిర్వహించి పూజలను జరిపారు.

కథలాపూర్: ఈ నెల 25న మండలంలోని భూషణరావుపేటలో చిలువేరి సాయాబు స్మారకార్థం నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల వారు 9701710968, 8143772949 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ధర్మపురి: మండలంలోని రాయపట్నం గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ 10 లక్షలు నిధులు మంజూరు చేయించారు. టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండలంలోని రాంసాగర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న లైసెట్టి విజయ్ తయారు చేసిన ఎరువులు చల్లే యంత్రం ఆవిష్కరణ ఇన్‌స్పైర్ మానక్ 2023లో ఆన్‌లైన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు జి. శ్రీలత గురువారం తెలిపారు.

కథలాపూర్ : మండలంలోని బొమ్మెనలో గురువారం వీర బ్రహ్మేంద్రస్వామి జాతరోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. వేదపండితులు స్వామి వారి కళ్యాణం నిర్వహించగా భక్తులు కనులారా వీక్షించారు. విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, మాజీ సర్పంచ్ పిడుగు లావణ్యతిరుపతిరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

●మండలంలోని తక్కళ్లపల్లిలో తిరుమల ఫర్టిలైజర్‌ను కొంతకాలంగా సక్రమంగా నడపకపోవడంతో లైసెన్స్‌ను రద్దు చేస్తూ ఉన్నతాధికారులకు సిఫార్సు చేసినట్టు ఏఓ యోగిత తెలిపారు. రైతులకు ఎరువులు, క్రిమిసంహారక మందులు సరఫరా చేయాలని పలుమార్లు దుకాణ దారునికి చెప్పినప్పటికీ రైతులకు సేవలు అందించడం లేదని గుర్తించామన్నారు. దీంతో గురువారం యజమానికి నోటీసులు అందించి లైసెన్స్ రద్దుకు జిల్లా వ్యవసా యాధికారులకు సిఫార్సు చేశామని చెప్పారు.

మెట్‌పల్లి : మెట్‌పల్లి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఉమామహేశ్వరరావును పట్టణానికి చెందిన మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ ఏ ఇస్లామియా అధ్యక్షుడు కుతుబోద్దిన్‌పాషా ఆధ్వర్యంలో నాయకులు సన్మానించారు. గురువారం డీఎస్పీ కార్యాలయంలో మర్యదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించి శుభకాంక్షలు తెలిపారు.